




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్ధిపేట

ఆదివారం 08 ఫిబ్రవరి 2026


### ఇంద్రేశంలో బీజేపీ గర్జన కాంగ్రెస్-బీఆర్ఎస్‌పై

# కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు

### కుటుంబ పాలనలతో రాష్ట్రం దివాలా బీజేపీ పాలనే ప్రత్యామ్నాయం : కేంద్రమంత్రి



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**
ఇంద్రేశం మునిసిపాలిటీ ఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నీతివంతమైన పాలన అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేస్తామని చెప్పి వారి కుటుంబాన్నే బంగారంగా మార్చుకున్నారని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ కుటుంబ పాలనతో విసిగిపోయిన

మిగతా 2 లో..

### రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేయడం పక్కా

**ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావంత్**



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచార సరళి, అమలవుతున్న ఎన్నికల వ్యూహాలు, పార్టీ బలాబలపై డీసీసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి తో సమావేశమైన

మిగతా 2 లో..

### ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాట్లు పూర్తి.



మిగతా 2 లో..

### అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

.. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి.

## సీఎం చేతుల మీదుగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**మేజర్ న్యూస్, నంగునూరు:-**
ఈనెల చివరిలో గాని వచ్చే నెల మొదటి వారంలో గాని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులు రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తో కలిసి సందర్శించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న పనులు, క్లీనింగ్ తప్ప దాదాపు పనులన్నీ పూర్తయ్యాయని చెప్పారు.నాలుగు మెగావాట్ల కెపాసిటీ గల ఆయిల్ ఫామ్ పిప్పి తో కూడిన వ్యర్థాలతో విద్యుత్ జనరేషన్ చేసే ప్లాంట్ కూడా పూర్తవుతుందని తెలిపారు. పనులు మొత్తం పూర్తిగా కాగానే ఫ్యాక్టరీ ప్రారంభించడానికి ముఖ్యమంత్రి సమయం

మిగతా 2 లో..

### హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి



# "స్కాంలు నిల్లు... స్కాంలు ఫుల్లు"

- సీఎం భాషపై ప్రశ్నించిన హరీశ్ రావు
- "రాజకీయాలు ఇంత హీనంగా ఉండాలా?"
- తెలంగాణ ఉద్యమంపై విమర్శలు
- "కేసీఆర్ ఉద్యమం చేస్తుంటే నువ్వు ఎక్కడున్నావు?"
- "తెలంగాణ చరిత్ర కేసీఆర్‌ది ద్రోహ చరిత్ర రేవంత్‌ది"
- నీటి ప్రాజెక్టులపై ఆరోపణలు
- "గోదావరి, కృష్ణా జలాల హక్కులు కాలరాస్తున్నారు"
- "డైవర్షన్ రాజకీయాలు ఎప్పటికీ పనిచేయవు
- తెలంగాణ ప్రజలే కుర్చీ నుంచి డైవర్షన్ చేస్తారు"

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**
ఇంద్రేశం మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఒక్కసారిగా హీట్ ఎక్కింది. ఎన్నికల



మిగతా 2 లో..

# సీఎం చేతుల మీదుగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం



(మొదటి పేజీ తరువాయి..)

కోరుతామన్నారు.ఫ్యాక్టరీ లోనే మూడు రోజులపాటు రైతు మేళ నిర్వహించి ఆయిల్ పామ్ పంటలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేసి వ్యవసాయ యాంత్రీకరణ, అధునాతన వ్యవసాయ పద్ధతులపై ప్రదర్శన, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులచే రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.120 మెట్రిక్ టన్నుల వరకు గెలలను ప్రాసెస్ చేసే అవకాశం ఉన్న ఈ ఫ్యాక్టరీ ఉత్తర తెలంగాణ వరప్రదాయంగా మారుతుందన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పండిన ఆయిల్ ఫామ్ పంటను ఇక్కడ ప్రాసెస్ చేసే కెపాసిటీ ఈ ఫ్యాక్టరీ కి ఉంటుంది చెప్పారు.రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన సంతకం పెట్టానని తెలియజేశారు.ఒకటిన్నర సంవత్సరంలోనే ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేశామన్నారు.ఆరోజు ఆయిల్ ఫామ్ గెల ఒక మెట్రిక్ టన్నుకు 12,000 రూపాయలు మాత్రమే ఉండే ఇప్పుడు 24,456 రూపాయలుగా పెరిగిందన్నారు.మన రాష్ట్రంలో నిర్ణయించే ఆయిల్ పామ్ గెలల ధరనే దక్షిణ భారత దేశంలో అమలవుతుందన్నారు.రాష్ట్రంలో మూడు, నాలుగు సంవత్సరాల నుండి ఆల్ఫా మొక్కలను పెట్టడం జరిగిందని అవి కోతకు రాగానే ఫ్యాక్టరీ అందుబాటులో ఉండాలని వేగంగా నిర్మించడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించడంతోపాటు ఆయిల్ రిఫైనరీ యూనిట్ నిర్మించడానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు.దేశంలో ప్రస్తుతం 12 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు అవుతుందని,ఇంకా దేశంలో 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట సాగు చేయవలసిన అవసరం ఉందన్నారు.సిద్దిపేట జిల్లాలో 14 నుండి 15 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు అవుతుందన్నారు.లక్ష కోట్ల రూపాయల విలువైన ఆయిల్ ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామన్నారు.రైతులకు ఎలాంటి నష్టం కలగజేయని ఆయిల్ పామ్ పంటను పండించేందుకు ముందుకు రావాలని సూచించారు.ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఓపెనింగ్ కొరకు, పనుల పరిశీలనకు వచ్చామన్నారు. ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ పామ్ తోటను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆయిల్ పామ్ పంటలు పండిస్తున్నారన్నారు.రైతులకు ఎలాంటి మార్కెటింగ్ ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తున్నామన్నారు. ఎకరానికి లక్ష రూపాయల పైన ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ పామ్ పంటేనన్నారు.దేశంలోనే అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించిన ఫ్యాక్టరీ ఇదని తెలిపారు.ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డైరెక్టర్, ఆయిల్ ఫెడ్ ఎం.డి యాస్మిన్ భాష, ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, వ్యవసాయ అధికారి గీత,హార్టికల్చర్ అధికారి బాలాజీ, వ్యవసాయ, హార్టికల్చర్,ఆయిల్ ఫెడ్ అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవులపల్లి యాదగిరి, నాయకులు చెలికాని యాదగిరి,జంగిటి శ్రీనివాస్, బాగు శ్రీకాంత్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# "స్కీంలు నిల్లు... స్కాంలు ఫుల్లు"



(మొదటి పేజీ తరువాయి..)

సభలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రెండున్నరేళ్ల పాలనపై నేరుగా దాడి చేస్తూ "స్కీంలు నిల్లుడ స్కాంలు ఫుల్లు" అంటూ మండిపడ్డారు.రాష్ట్రంలో ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించలేకపోయిన ప్రభుత్వం స్కాం క్యాలెండర్ మాత్రం విడుదల చేసిందని విమర్శించారు. ప్రజలు అడిగే ప్రతి ప్రశ్నకు డైవర్షన్ రాజకీయాలే సమాధానమని, కానీ ఆ డైవర్షన్ ఎక్కువ రోజులు పనిచేయదని హెచ్చరించారు. చివరకు తెలంగాణ ప్రజలే సీఎం కుర్చీ నుంచి డైవర్షన్ చేస్తారని ఘాటుగా వ్యాఖ్యానించారు.మున్సిపల్ ఎన్నికల సభల్లో అభివృద్ధి గురించి చెప్పాల్సింది పోయి వ్యక్తిగత దూషణలు చేయడం సరైంది కాదని ప్రశ్నించారు. సీఎం వాడుతున్న భాష రాజకీయాలకు తగినదా అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ పోరాడుతుంటే రేవంత్ ఎక్కడున్నాడో ప్రజలకు తెలుసని, తెలంగాణ చరిత్ర కేసీఆర్‌దైతే ద్రోహ చరిత్ర రేవంత్‌దని తీవ్ర ఆరోపణలు చేశారు.నీటి ప్రాజెక్టులపై కూడా హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను దెబ్బ తీస్తున్నారని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రజల ప్రయోజనాలకంటే ప్రతిపక్షాలపై విమర్శలకే ప్రభుత్వం సమయం కేటాయిస్తోందన్నారు.చివరగా కార్యకర్తలకు పిలుపునిస్తూ రేవంత్ వ్యాఖ్యలను పట్టించుకోకుండా అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగురేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు. మండల అధ్యక్షులు. మున్సిపల ఎన్నికల పోటీ చేస్తున్న అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



.సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 202628 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఓరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్

## కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హుస్నాబాద్ మేజర్ న్యూస్:**

హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్ అన్నారు.వారు మాట్లాడుతూ..మీరు గత రెండు సంవత్సరాలుగా ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అసాధ్యమైన అంశాలు అనేక సమస్యలకు వీరోచితంగా గుండె ధైర్యంతో పరిష్కారం చేశారు.దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న దేశంలో మొదటి కుల గణన చేసిన ఏకైక ప్రభుత్వం రాహుల్ గాంధీ కళలకు అనుగుణంగా బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేయాలని కుల గణన చేయడంజూ చేశారు.సుదీర్ఘ కాలం పెండింగ్ లో ఉన్న మాదిగ ఉప కులాల వర్గీకరణ ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 9800 కోట్లు ఖర్చు చేసింది.దేశంలో ఎక్కడ లేని విధంగా ధనికులతో సమానంగా పేదలు సైతం తినాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.నీళ్ళు నిధులు నియామకాలు కోసం తెలంగాణ ఉద్యమం జరిగింది.. రెండు సంవత్సరాల్లో 75 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.ధాన్యం పండించడం లో దేశంలోనే తెలంగాణ మొదటిస్థానంలో ఉంది.పంజాబ్ ను అధిగమించి పంటల మొదటి స్థానంలో ఉంది.. ప్రతి గింజా కొంటున్న ప్రభుత్వం సన్న వడ్లు కి 500 బోనస్ ఇస్తున్నాం రైతు భరోసా ఇచ్చాం.రైతు రుణమాఫీ 21 వేల కోట్లు చేశాం.22 వేల కోట్లతో 4 లక్షల ఇందిరమ్మ ఇళు నిర్మిస్తున్నాం.చేనేత కార్మికుల రుణమాఫీ చేశాం.కంటోన్మెంట్ లో బుద్ధి చెప్తారని అన్నారు.ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ను గెలిపించారు.జూబ్లీహిల్స్ లో మీ పని ఐపోయింది అన్నారు.. 25 వేల మెజారిటీ తో కాంగ్రెస్ ను గెలిపించారు.సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారు.ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా మిమ్మల్ని నమ్మరు.100 శాతం కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారు.మీ కాలంలో చేసిన పాపలు తప్ప రెండు సంవత్సరాల్లో పేదలకు అన్నం పెట్టాం.ఉచిత విద్యుత్ ఇచ్చాం.వ్యవసాయ సబ్సిడి అందిస్తున్నాం.నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మీరు చేసిన నిర్వాకంతో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేశారు.తెలంగాణ ప్రజలను అగమ్యగోచరంలోకి నెట్టారు.ప్రజలు ఇచ్చిన మనోధైర్యం శక్తితో అండగా ఉంటాం.యావత్ తెలంగాణ లోని అన్ని మున్సిపాలిటీ లు కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి పిలుపునిచ్చారు.ద

# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేయడం పక్కా

(మొదటి పేజీ తరువాయి..)

సచిన్ సావంత్ కామెంట్స్:

ఈ ఎన్నికల ప్రచారం కోసం తెలంగాణ వ్యాప్తంగా పర్యటించాను..... మొత్తం తెలంగాణ లో కాంగ్రెస్ హవా నడుస్తోంది

అన్ని మున్సిపాలిటీ లు, కార్పొరేషన్ లను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తోంది. ఇందులో నాకు ఎలాంటి సందేహం లేదు.

గత బిఆర్ఎస్ పాలనలో అంతులేని అవినీతి తో తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలుజేశారు.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత 2 లక్షల రుణ మాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం, ఉచిత బస్సు, రేషన్ కార్డులు జారీ , ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో పేదలకు లబ్ధి జరుగుతోంది.బీజేపీ ఎక్కడై తే పోటీ చేస్తున్న దో.. అక్కడ అభివృద్ధి కంటే... హిందూ , ముస్లిం ల మధ్య గొడవల పై పెట్టీ లబ్ధి పొందుతోంది.పఠాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ లో బీజేపీ వాళ్ళు జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ద్వాసం చేశారు.

అసలు శివాజీ నీ తిరిగి మనుగడ లోకి తీసుకువచ్చిందే జ్యోతి రావు పూలే పీశ్వా లు చరిత్ర లో శివాజీ పేరు ఉందొద్దని ఆయన సాహిత్యాన్ని ధ్వంసం చేస్తే.... జ్యో తో రావు పూలే నే ఛత్రపతి శివాజీ మహారాజ్ సమాధి ని కనిపెట్టి శివాజీ చరిత్ర ను విశ్వ వ్యాప్తం చేశారు. శివాజీ పేరు చెప్పుకుని రాజకీయాలు చేస్తున్న బీజేపీ శివాజీ చరిత్ర ను వెలికి తీసిన మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేస్తున్నారు.దేశవ్యాప్తంగా బీజేపీ ఇలా కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందుతోంది. రాముడు పేరు చెప్పుకొని రాజకీయాలు చేసే బీజేపీ నాయకులు రాముడి స్ఫూర్తి ని మాత్రం వదిలేస్తున్నారు...... టీఆర్ఎస్ నుండి బిఆర్ఎస్ గా పార్టీ పేరు మార్చుకున్నా ఆ పార్టీ కి కలిసిరావడం లేదు. దేశ వ్యాప్తంగా ఎక్కడా అంబాసిడర్ ను వాడటం లేదు.ఇక్కడ తెలంగాణ లో సైతం ప్రజలు అంబాసిడర్ గుర్తును పక్కన పెట్టేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేయడం పక్క అని ఆయన అన్నారు.

# కారు గుర్తుకు ఓటేద్దాం

## రాచమల్ల అనిల్‌ను గెలిపిద్దాం!

## అభివృద్ధి మార్గంలో ముందడుగు మన ఓటు మన భవిష్యత్

## ఇంద్రేశం కోసం పనిచేసే నాయకుడు మన రాచమల్ల అనిల్ గౌడ్!







**పటాన్ చెరు మేజర్ న్యూస్.....**

పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం మున్సిపాలిటీ 14వ వార్డు ఎన్నికలు రాజకీయంగా హీట్ పెంచుతున్నాయి. ప్రధాన పార్టీల మధ్య పోటీ తీవ్రంగా ఉన్న 14 వార్డు కౌన్సిలర్ బీఆర్ఎస్ అభ్యర్థి రాచమల్ల అనిల్ గౌడ్ ప్రచారం రోజురోజుకు ఊపందుకుంటోంది. ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలుస్తున్న ఆయనకు స్థానిక ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. మహిళలు హారతులతో స్వాగతం పలకగా, యువత బైక్ ర్యాలీలతో మద్దతు ప్రకటించడం ప్రచారానికి మరింత ఊపు తెచ్చింది.

ఇంటింటా ప్రచారం సమస్యలపై ఫోకస్..

గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుతున్న రాచమల్ల అనిల్ గౌడ్ ప్రతి కాలనీ సమస్యను నోట్స్ తీసుకుంటున్నారు. డ్రైనేజీ సమస్యలు, రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు, చెత్త నిర్వహణ, పార్కుల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు. ప్రజలు చెప్పే చిన్న సమస్యలను కూడా వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన వెల్లడించారు. “ఎన్నికల తర్వాత కనిపించని నాయకుడు కాదుడ ఎప్పుడూ అందుబాటులో ఉండే వార్డు సేవకుడిగా పనిచేస్తాను” అని ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధే అజెండా..

రాచమల్ల అనిల్ గౌడ్ మాట్లాడుతూ “ఇంద్రేశం వేగంగా పెరుగుతున్న ప్రాంతం. జనాభా పెరుగుతున్న కొద్దీ మౌలిక వసతులు పెరగాలి. ప్రతి కాలనీకి శాశ్వత డ్రైనేజీ, మెరుగైన రోడ్లు, శుభ్రత, పారదర్శక పాలన ఇవే నా ప్రధాన లక్ష్యాలు. కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే మీ ఆశలు నెరవేరేలా కృషి చేస్తాను” అని ప్రజలను కోరారు.

ప్రజల స్పందన

స్థానికులు మాట్లాడుతూ “మా సమస్యలు వినిపించే వ్యక్తి కావాలిడ అనిల్ గౌడ అలాంటి వ్యక్తి“యువ నాయక

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

## జహీరాబాద్ డిఎస్పి సైదా

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



పట్టణాలతో పాటు ప్రతి గ్రామంలో నీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం అవుతాయని జహీరాబాద్ డిఎస్పి సైదా పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం చాల్కి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలను జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంత్ తో కలిసి ఆయన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి సైదా మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, అవి 24 గంటలు నిరంతరం పనిచేస్తూ నేరాల నివారణకు, నిందితుల గుర్తింపుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ఈ కాలంలో గ్రామాలు, నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఫుటేజీని ఎప్పటికప్పుడు పోలీసులు పర్యవేక్షిస్తారని వివరించారు. అలాగే ఎవరైనా గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, భద్రత విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చాల్కి గ్రామంలో ఎలాగైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారో ..అదే మాదిరిగా ప్రతి గ్రామంలో కెమెరాలు ఏర్పాటు చేస్తున్నందుకు ప్రజాప్రతినిదులు ముందుకు రావాలని ఆయన కోరారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవడంపై గ్రామ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి తో పాటు గ్రామస్తులను డిఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో హద్నూర్ ఎస్సై సుజిత్, గ్రామ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల పరిధిలోని మర్డి గ్రామంలో శనివారం ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఖేడ్ మహిళలలో రొమ్ము క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నిర్ధారణకు ఉచిత పరీక్షలు, అవగాహన కార్యక్రమాన్ని నారాయఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రత్యేకంగా పాల్గొని, ప్రోత్సహించారు. తెలంగాణ ప్రభుత్వం, ప్రపంచబ్యాంకు సహకారంతో అమలు చేస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది మహిళలకు ఉచిత పరీక్షలు చేసి, క్యాన్సర్ లక్షణాల గురించి అవగాహన కల్పించారు. ప్రారంభ దశలో కనుక్కొనే వ్యాధిని చికిత్స చేస్తే పూర్తిగా నయం చేయవచ్చని డాక్టర్ సంజీవరెడ్డి ప్రజలకు సూచించారు. మొబైల్ స్క్రీనింగ్ వాహనాల ద్వారా గ్రామాల్లోకి చేరుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను కొనియాడారు. ఈ కార్యక్రమం ద్వారా పేదలు, గ్రామీణ మహిళలకు ఉచిత ఆరోగ్య సేవలు అందుతున్నాయని, అందరూ పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. మీ ఆరోగ్యం మీ చేతే! క్యాన్సర్‌పై అవగాహన పెంచుకుని, త్వరగా చికిత్స తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో వారి వెంట వైద్యులు మరియు యెన్నం విజయలక్ష్మి సర్పంచ్, నరసింహ రెడ్డి సిడిసి మాజీ ఛైర్మెన్ మరియు మార్డి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# అందరికీ అందుబాటులో ఉంటాం.. ఆదరించండి

## 5,8,9వ వార్డుల టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ అభ్యర్థులు

## రోడ్డు షోలో విస్తృత ప్రచారం

## రోడ్ షోలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి





**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో టిఆర్ఎస్ అభ్యర్థుల రోడ్ షో ప్రచారం శుక్రవారం జోరుగా కొనసాగుతోంది. 5,8,9 వ వార్డులో టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గద్దె సుష్మ గణేష్, ఆకుల మమతా నవీన్, అరికాల సంధ్య సురేష్ రోడ్ షో ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులో గడపగడపకు వెళ్లి వృద్ధులు, యువకులు, మహిళలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు టిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి తమను ఆశీర్వదించాలని ఓటర్లను వినంబరంగా విజ్ఞప్తి చేశారు. టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే వార్డులలో నెలకొన్న సమస్యలు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అందరికీ అందుబాటులో ఉంటామని అభ్యర్థులు, నాయకులు పేర్కొన్నారు. మున్సిపాలిటీగా ఏర్పాటైన గడ్డపోతారం మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా రెపరెపలాడించాలని వార్డు ప్రజలను కోరారు. మహిళల అభ్యర్థులకు అవకాశం కల్పించాలని ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ఓటర్లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 8 ఫిబ్రవరి 2026

# హుస్నాబాద్ మున్సిపల్ లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

## - ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుదాం
## - హుస్నాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే సమగ్ర అభివృద్ధి
## - హుస్నాబాద్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్,ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు





హుస్నాబాద్, మేజర్ న్యూస్: హుస్నాబాద్ పట్టణ ప్రజల సహకారంతో మున్సిపల్ పై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్, ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని 3,4,5,16 వార్డుల్లో స్థానిక అభ్యర్థులు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి ప్రజలకు సాగు, తాగునీళ్లు ఇచ్చి పట్టణాలు గ్రామాలు అనే తేడా లేకుండా అభివృద్ధిని పరుగులెత్తించి దేశంలోనే అగ్రగామిగా నిలిపిన కేసీఆర్ కు మరకలు అంటించేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగినందుకు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తోపాటు ఇతర నాయకులపై కమిషన్లు, కేసులు నోటీసులు అంటూ వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. కమిషన్లు, విచారణలు ఇప్పటివరకు ఏమి తేల్చాయో చెప్పాలన్నారు. హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ తన అవసరానికి తగ్గట్లు ప్రవర్తిస్తాడని అన్నారు. ఓట్లకు ముందు అందరిని దగ్గరికి తీసుకొని పైపై ప్రేమను నటిస్తూ ఓట్లు అయిపోయాక ఇటువైపు చూడకుండా హైదరాబాదులోనే మకాం వేస్తాడు అన్నారు. ఉచిత బస్సు, రేషన్ కార్డులు ఇచ్చి అన్నీ చేశామని చెప్పడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. మహిళలకు నెలకు 2500, తులం బంగారం, స్కూటీలు, ఆసరా పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ దేనని విమర్శించారు. హుస్నాబాద్ లో ఓడిపోతామనే భయంతోనే మంత్రి పొన్నం బీఆర్ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ గా చేసిన వారిని పార్టీలోకి తీసుకొని బీఆర్ఎస్ అభ్యర్థులను భయపెడుతూ ప్రలోభాలకు గురి చేసే కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయంతోనే హుస్నాబాద్ సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, పట్టణ ప్రజలు మాయ మాటలు, గారడీ చేష్టలను నమ్మి మోసపోవద్దని కోరారు. పట్టణంలోని 20 వార్డుల్లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# రాష్ట్ర స్థాయి సృజన టెక్ ఫెస్ట్ పోటీలకు సిద్దిపేట పాలిటెక్నిక్ విద్యార్థుల ఎంపిక



మేజర్ న్యూస్, నంగునూరు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, అనుబంధ ఇంజనీరింగ్ విభాగంలో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాజగోపాలపేట లోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్ ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించింది. ఈ నెల 6వ తేదీన సిద్ధిపేట పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన పోటీలలో ప్రదర్శన ఈ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయింది. ఈ టెక్ ఫెస్ట్ లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఎనిమిది పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం ఎనిమిది ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. ఈ పోటీలకు వై రాజు సమన్వయకర్తగా వ్యవహరించారు. జరిగిన ఈ పోటీలకు కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఇ.మల్లికార్జున్ పటాన్ చెరువు బియస్ఎన్ఎల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ చైతన్య న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో సిద్దిపేట పాలిటెక్నిక్ విద్యార్థులు మొదటి స్థానం, నారాయణఖేడ్ పాలిటెక్నిక్ విద్యార్థులు రెండవ స్థానం, గజ్వేల్ పాలిటెక్నిక్ విద్యార్థులు మూడవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా సృజన టెక్ ఫెస్ట్ పోటీలలో మొదటి స్థానం పొందిన సిద్దిపేట పాలిటెక్నిక్ విద్యార్థులను ఎలక్ట్రానిక్స్ శాఖధిపతి వై రాజును మరియు ప్రాజెక్ట్ గైడ్ రాజమౌళిని ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్, వివిధ విభాగ అధిపతులు అభినవ్, షెహాబాజ్, రాజు, ఎ.ఓ.రాజేశ్ అధ్యాపక, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

## - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్. జిల్లా పరిధిలోని గజ్వేల్ పట్టణ మున్సిపల్ ఎలక్షన్స్ లో భాగంగా శనివారం రోజున మూడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఇంటింటి ప్రచారం చేస్తూ జోరుగా ప్రచారం సాగించారు.ఇంటింటికి వెళ్లి జంగం రమేష్ గౌడ్ మూడో వార్డు అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులను పట్టణ ప్రజలకు వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాల వల్ల కాంగ్రెస్ పార్టీ కి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ప్రతి పక్షాలు జీర్ణించుకోలేక అసత్య ప్రచారాలు చేస్తున్నాయని మండి పడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ,మార్క సతీష్ కుమార్ ,అర్బన్ మండల అధ్యక్షులు సిద్దిపేట బిక్షపతి నవీన్ గౌడ్ గౌడ సంఘం మండల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ జిల్లా నేత అనిల్ నేత పాల్గొనడం జరిగింది.

# వరదరాజుపూర్ లో పెద్దపులి కలకలం



మర్కుక్ మేజర్ న్యూస్: వరదరాజుపూర్ లోమండలంలోని వరదరాజపూర్ గ్రామంలో పెద్దపులి సంచరిస్తోందన్న ప్రచారం గ్రామస్తుల్లో కలకలం రేపింది. శుక్రవారం గ్రామ శివారులోని ఒక దొడ్డి వద్ద కట్టేసి ఉంచిన దూడ మృతిచెందగా, పెద్దపులి దాడి చేసి ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. దూడపై ఉన్న గాయాలు పెద్దపులి చేసినవిగా కాకుండా హైనా (అడవి జంతువు/కుక్క జాతి) సంబంధించినది చేసినవిగా గుర్తించామని అధికారులు తెలిపారు. అక్కడ పెద్దపులి ఆనవాళ్లు ఎక్కడా లేవని స్పష్టం చేశారు. గ్రామస్తులు, రైతులు ఎవరు భయభ్రాంతులకు గురికావద్దని, పెద్దపులి సంచారం లేదని అటవీ శాఖ అధికారులు భరోసా ఇచ్చారు.

# కేసీఆర్ కప్ సందర్భంగా క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



మర్కుక్ మేజర్ న్యూస్ :మండలంలో నిర్వహిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య పాల్గొని క్రీడాకారులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిని మహేష్, అచ్చం గారి భాస్కర్, బుల్లె మల్లేష్, సంతోష్ రెడ్డి తదితరులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# బహిరంగ మద్యపానం నిషేదం

## - పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై , శాంతిభద్రతలకు విఘాతం కలిగిశీచే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.ఇప్పటివరకు కేవలం జరిమానా మాత్రమే విధించేవారు, కానీ ఇకపై ఈ-పెట్టీ కేసుల్లో కూడా జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తించడం, గొడవలు చేయడం లేదా ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై కేసులు నమోదు చేయబడతాయన్నారు.జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు సహకరించాలని సూచించారు.ఎక్కడైనా బహిరంగ మద్యపానం జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదు

## - పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్. పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2వ సాధారణ మున్సిపాలిటీ , మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా, శాంతి భద్రతల నడుమ జరిగేందుకు గాను సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ 2023 అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ నెల 09 నుండి సాయంత్రం 05:00 గంటల నుండి 12 వరకు ఉదయం 07:00 గంటల వరకు అమలులో ఉంటాయన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం, కర్రలు, లాఠీలు, రాళ్లు, కొడవళ్ళు, గొడ్డళ్ళు మరియు ఇతర ప్రాణాంతక ఆయుధాలను కలిగి ఉండటాన్ని పై తెలిపిన చట్టం ద్వారా నిషేధించబడిందన్నారు.చేర్యాల , హుస్నాబాద్, దుబ్బాక , గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలో అమలులో ఉంటుందన్నారు.ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది, నిజమైన అంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఆంక్షలలో మినహాయింపు ఉంటుందన్నారు.పై నిబంధనలు ఉల్లంఘించే ఏ వ్యక్తినైనా చట్టం ప్రకారం ప్రాసిక్యూట్ చేసి శిక్షార్హులుగా పరిగణించబడుతుందన్నారు.

# 18వ వార్డు అభివృద్ధికి సరైన నాయకుడు శ్రీరామ్ సరస్వతి నరేందర్

## - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్..దుబ్బాక పట్టణంలోని 18వ వార్డును అభివృద్ధి చేసే నిజమైన వ్యక్తి శ్రీరామ్ సరస్వతి నరేందర్ కే ఓటు వేయాలని దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రజలను కోరారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు 18వ వార్డులో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీతోనే వార్డు అభివృద్ధి సాధ్యమని ప్రజాసమస్యలపై అవగాహనఉన్ననాయకుడు శ్రీరామ్ సరస్వతి నరేందర్ రేనని స్పష్టం చేశారు.గత పాలకులు 18వ వార్డు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని మౌలిక వసతులు రోడ్లు డ్రైనేజీ త్రాగునీరు వంటి సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.డబ్బుల కోసం రాజకీయాల్లోకిరాలేదు.ప్రజాసేవ చేయడానికే వచ్చాం.వార్డు అభివృద్ధే మా లక్ష్యం మా తపన అని ఆయన స్పష్టంగా తెలిపారు.అందుకే ప్రజలు ఆలోచించి చేతి గుర్తుపై ఓటు వేసి శ్రీరామ్ సరస్వతి నరేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించి18వ వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఓటర్లు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కృత్యాధార బోధనతో ఉత్తమ ఫలితాలు



కుకునూరుపల్లి/మేజర్ న్యూస్.కృత్యాధార బోధనతో విద్యార్థుల అంతర్గత శక్తులు బయటపడతాయని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.శనివారం కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థులు సైన్స్ కృత్యాలలో భాగంగా అద్భుతమైన నైపుణ్యంతో మట్టితో వివిధరకాలైన కళాకృతులను తయారు.చేసి పాఠశాలలో ప్రదర్శించారు. వాటిని ఆయన పరిశీలించి విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.సైన్స్ పాఠ్యాంశంలోని మట్టిలోనిరకాలు,స్వభావం లక్షణాలను వివరించే క్రమంలో విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కలిగించేందుకు ఉపాధ్యాయులు వివిధరకాలమట్టిని సేకరించి విద్యార్థులు స్వీయ అనుభవంతో అభ్యసించేందుకు కృత్యాలు నిర్వహించారు. కృత్యాధారభోదన ద్వారాపాఠ్యాంశాలు ఎక్కువకాలం గుర్తుండిపోతాయని విద్యార్థులలో నైపుణ్యాలు, పెంపొందుతాయని ఎంఈఓ పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికురాలి కుటుంబానికి సీఐటీయూ అండ



మర్కుకు మేజర్ న్యూస్: మండలంలోని కాశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికురాలు లక్ష్మి( 65) అనారోగ్యంతో బాధపడుతూ శు క్రవారం మృతి చెందారు. శనివారం సీఐటీయూ యూనియన్ సభ్యులు మృతురాలి కుటుంబాని పరమార్శించి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా యూనియన్ ఎప్పుడూ కార్మిక కుటుంబాలకు అండగా ఉంటుందని నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మల్లేశం, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నాగయ్య, బాబు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

## - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్..







బెజ్జంకి,మేజర్ న్యూస్: పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ పేర్కొన్నారు.బెజ్జంకి శివారులోని ఎల్లంపల్లి ఆదర్శ విద్యాలయాన్ని శనివారం ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశాల మేరకు ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలసి సందర్శించారు.పాఠశాల ప్రహరీ గోడ కూలగా పరిశీలించి మరమత్తు నిర్మాణ పనులపై నాయకులతో కలిసి సమీక్షించారు.అనంతరం పాఠశాలలో సౌకర్యాలు,పరిశుభ్రత,వంట సామాగ్రి,తరగతుల నిర్వహణ, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం అన్నం,కూరలు పరిశీలించారు. పేదలకు,విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం నాణ్యతతో కూడిన సన్నబియ్యం అందజేస్తుందన్నారు.కామన్ మెనూ పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు ఒగ్గు దామోదర్ సూచించారు.అనంతరం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు.పిల్లలకు పౌష్టికారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు.ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్,కాంగ్రెస్ నాయకులు రావుల నరసయ్య,లింగాల శ్రీనివాస్,రోడ్డ మల్లేశం,బండి వేణు,గుబురే చంద్రం,ఇస్కిల్ల ఐలయ్య,కత్తి రమేష్,బోనాల మల్లేశం,పూర్మ నారాయణరెడ్డి,బోనగిరి శ్రీనివాస్,ఎలిగే సతీష్,బోనగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

## - స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
## - హుస్నాబాద్ ఏసిపి సదానందం



చేర్యాల /మేజర్ న్యూస్. సిద్దిపేట జిల్లా సిపి రష్మీ పెరుమాళ్ ఆదేశానుసారం ఓటర్లలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యలో భాగంగా శనివారం చేర్యాల మున్సిపాలిటీ కేంద్రంలో దాదాపు 100 మంది పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఏసీపి సదానందం తెలిపారు. 11వ తేదీన మున్సిపాలిటీ ఎన్నికలు జరిగే సందర్భంలో స్థానిక ఓటర్లలో భద్రత భావం కల్పించడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండాలని కోరారు. పోలీసులు విది నిర్వహణలో భాగంగా మున్సిపల్ ఎలక్షన్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేసిన చేర్యాల సీఐ బానోతు రమేష్ నాయక్, ఎస్సై వేముల నవీన్ ను ఏసీపి సదానందం అభినందించారు

# 108 అంబులెన్స్ లో సుఖ ప్రసవం

## - తల్లి బిడ్డ క్షేమం



కుకునూరుపల్లి/మేజర్ న్యూస్.. కుకునూరుపల్లి మండలం రాయవరం గ్రామానికి చెందిన సుజాత భర్త ఐలయ్య శనివారం పురిటి నొప్పులతో బాధపడుతూ 108 ఫోన్ చేయగా వెంటనే రాయవరం గ్రామానికి చేరుకొని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మధ్య మార్గంలో తీవ్ర నొప్పులు రావడంతో 108 సిబ్బంది లక్ష్మణ్ వంశీ ఆమెకు సుఖప్రసవం చేసి తీగుల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

## - గ్రామ సర్పంచ్ ఎలుముల మహేశ్వరీ,దేవరాజ్



మిరుదొడ్డి, మేజర్ న్యూస్. మండల కేంద్రంలోనీ ఎస్సీ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం రోజున గ్రామ సర్పంచ్ ఎలుముల మహేశ్వరీ బిదేవరాజ్ , ఉప సర్పంచ్ పెద్ద. కుర్మ కరుణాకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ పనులకు సంబంధించిన టెండర్ గత సంవత్సరం మంజూరైనప్పటికీ, అనివార్య కారణాల వల్ల పనులు నిలిచిపోగా గ్రామ సర్పంచ్ ఎలుముల మహేశ్వరి-దేవరాజు ప్రత్యేక చొరవతో ఎంపీ రఘునందన్ రావు ను సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి పంచాయితీ రాజ్ శాఖ డి ఈ కి ఫోన్ చేసి మిరుదొడ్డి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఆ ఆదేశాల మేరకు 4వ వార్డు 5వ వార్డులలో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ మాట్లాడుతూ ఎంపీ సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి, లింగాల సదానంద రెడ్డి, చింతమడక యాదగిరి,పెద్దమతారి లక్ష్మణ్, గుండోళ్ళ మల్లయ్య, మద్దెల రాజయ్య,గొల్ల విజయ్, జ్ఞానేశ్వర్,నేరెడ్ల నేరెడ్ల నరేష్, పిట్ల ప్రశాంత్ గ్రామ పెద్దలు కాస కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ ధర్మారం లక్ష్మి-మల్లయ్య, గుండోళ్ళ ఎల్లయ్య పాల్గొన్నారు. నూతన పాలకవర్గం ఏర్పడిన తరువాత చేపట్టిన తొలి అభివృద్ధి కార్యక్రమం 4వ మరియు 5వ వార్డులలో ప్రారంభం కావడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పులి కోసం ఫారెస్ట్ అధికారుల గాలింపు

## - వివిధ గ్రామాల్లో పులి పాదముద్రల గుర్తింపు

## - మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు



మద్దూర్/మేజర్ న్యూస్. మద్దూరు మండలంలో పులి సంచరిస్తున్నట్లుగా ఆయా గ్రామాల రైతుల సమాచారం మేరకు హుస్నాబాద్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిద్ధార్థ రెడ్డి, చేర్యాల డిఆర్ఓ లింగమూర్తి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు లు శనివారం మండలంలోని లద్నూర్, వంగపల్లి, ఉప్పరోనిగడ్డ, వల్లంపట్ల గ్రామాలలో సందర్శించి పాదముద్రలను పరిశీలించారు. అంతకుముందు లద్నూర్ గ్రామానికి చెందిన పుట్ట అనంతరెడ్డి వ్యవసాయ బావి వద్ద పులి దాడిలో మృతిచెందిన లేగ దూడను అధికారులు పరిశీలించి ఘటన స్థలంలో కెమెరాలను ఏర్పాటు చేశారు. అనంతరం వల్లంపట్ల కూటిగల్ బైరాన్ పల్లి బెక్కల్ గ్రామాల మధ్య ఉన్న జెనిగల వాగులో డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి పులి కోసం ఫారెస్ట్ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మద్దూరు దూళ్మిట్ట మండలాలలోని వివిధ గ్రామాల్లో పులి సంచరిస్తున్నట్లు తాము గుర్తించామని ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ బావుల వద్ద రైతులు పశువులను రాత్రివేళలో సురక్షిత ప్రాంతాలకు తీసుకెళ్లాలని సూచించారు.

# విద్యుత్ సమస్యలపై పరిష్కారం కొరకు చేపట్టిన కార్యక్రమం పల్లెబాట

## - ప్రజలకు విద్యుత్ సమస్యలపై తక్షణ పరిష్కారం కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



దుబ్బాక మేజర్ న్యూస్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యుత్ అధికారుల పల్లెబాట కార్యక్రమాన్ని శనివారం రోజున జిల్లా విద్యుత్ అధికారులచే రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో భూంపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య విద్యుత్ అధికారులతో మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా మరమ్మతులు చెప్పటాలి. రైతులు కెపాసిటర్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. తద్వారా విద్యుత్తును పొదుపు చేయడంతో పాటు హై వోల్టేజ్, లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించుకోవచ్చని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు విద్యుత్ సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి తక్షణ పరిష్కారం కల్పిస్తామని అన్నారు. విద్యుత్ లైన్ల కింద ఎత్తుగా ఉండే చెట్లను పెంచడం వల్ల గాలి,దుమారాలు వచ్చినప్పుడు తోటి రైతులకు ఇబ్బంది కలుగుతుందని తెలిపి వాటిని సవరించుకోవాలని అన్నారు. అనంతరం గ్రామాల్లోని రైతులు పలు సమస్యలు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురాగా వాటికి తక్షణకు పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అక్బరు పేట-భూంపల్లి మండలం లోని సర్పంచులు అందరు పాల్గొని ఆయా గ్రామాల్లోని సమస్యలను తెలిపారు. అనంతరం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పెరిగిన చెట్లను తొలగించారు. చైర్మన్ వెంకటయ్య తో పాటు జిల్లా సుపెరిండెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ డిఈ ఏఈ భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి,సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు మండల కుమార్ సర్పంచ్లు మౌనిక-యేసు రాజు నారాయణరెడ్డి రేణుక రాజు రజిత దశరథ్ భాగ్యలక్ష్మిచిరంజీవి ప్రభాకర్ చంద్రశీ దయాకర్ ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం వార్డ్ సభ్యులు రంజిత్ ప్రవీణ్ కొండల్ విద్యుత్ అధికారులు లైన్మెన్ లు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలే ప్రాధాన్యం

## - దుబ్బాక అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం..

## - దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి...



దుబ్బాక మేజర్ న్యూస్. దుబ్బాక పట్టణంలోని 2,3,4వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మద్దతుగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ ప్రతి ఇంటి సమస్యకు పరిష్కారం చూపే ప్రజాపాలననే కాంగ్రెస్ పార్టీ నమ్ముతుంది. పలు వార్డు అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుని తాగునీరు రహదారులు డ్రైనేజీ పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మా సంకల్పం అని తెలిపారు. వార్డులో వీధి లైటింగ్ బలోపేతం సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా భద్రత పెంపు మహిళలు యువత కోసం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘన విజయం సాధించి ఆదర్శవంతమైన వార్డులుగా తీర్చిదిద్దుతామని శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా..

## - లచ్చపేట పరిధిలోని 10, 11, 12వ వార్డులలో ప్రచారం నిర్వహించిన దుబ్బాక శాసనసభ్యులు శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి..



దుబ్బాక మేజర్ న్యూస్. దుబ్బాక మున్సిపల్ ఎన్నికల ప్రచారం శనివారం రోజున ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గతరెండున్నరసంవత్సరాల్లో మున్సిపాలిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దుబ్బాక మున్సిపాలిటీని అభివృద్ధి చేశామని తెలిపారు. దుబ్బాకలో బీఆర్ఎస్ గెలిచిందనే కక్షతో అభివృద్ధి నిధులను ఆపేశారని ఆరోపించారు. రాజకీయంగా ఏమైనా ఉంటే తనపైతీర్చుకోవాలని దుబ్బాక ప్రజలపై కాదఅన్నారు. దుబ్బాక అభివృద్ధి కోసం ఢిల్లీ నుంచి పెద్ద నాయకులు వస్తారని ప్రజలు ఆశించారని కానీ వారు అభివృద్ధి గురించి కాకుండా విమర్శలకే పరిమితమయ్యారని పేర్కొన్నారు. తమను విమర్శించడం వల్ల దుబ్బాక ప్రజల సమస్యలు పరిష్కారమవవని అన్నారు. తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ వైపే చూస్తున్నారని రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దుబ్బాక మున్సిపాలిటీని బీఆర్ఎస్‌కు అప్పగిస్తే నిధులు తెచ్చి అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే గారు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లను ఘన విజయం సాధింపజేయాలని కోరారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక కామ్రేడ్ నరేష్ ను గెలిపించండి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ 11వ వార్డులో సిపిఐ ఇంటింటా ప్రచారం



చేర్యాల : ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక కామ్రేడ్ రామగల్ల నరేష్ ను కౌన్సిలర్ గా గెలిపించాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. 11వ వార్డు అభ్యర్థి నరేష్ గెలుపుకై శనివారం సిపిఐ కార్యకర్తలతో కలిసి ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి సంఘం నాయకుడిగా ఉన్నత చదువులు చదివిన విద్యావేత్తగా మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ పార్టీ తరఫున పోటీ చేస్తున్నాడని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ప్రశ్నించే గొంతుకను గెలిపిస్తే కాలనీలో నెలకొన్న అనేక సమస్యలపై ప్రజా సమస్యల పట్ల పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తిగా ముందుకొస్తున్నాడని అన్నారు. నిరంతరం పట్టణంలో నెలకొన్న సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని అన్నారు. డబ్బు, మద్యం ప్రలోభాలకు తలొగ్గకుండా ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన పోరాడే వ్యక్తిని ఎన్నుకుంటే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, జేరిపోతుల జనార్ధన్, వేల్పుల ప్రసన్నకుమార్, నంగి కనకయ్య, సుంకోజు రజిత, నంగి సత్తయ్య, ప్రజానాట్యమండలి కళాకారులు కాళ్ల శ్రీనివాస్, బిచ్చాల నర్సింహులు, సాదుల రంజిత్, దానయ్య, అశ్విని, కనకవ్వ, భవాని, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వాటర్ ఆపరేటర్ మృతి

**- గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని మార్చురీకి తరలించిన అధికారులు..**

**- మృతి పై అనుమానాలు ఉన్నాయంటూ బంధువుల ఆందోళన..**





సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: అనుమానాస్పద స్థితిలో వాటర్ ట్యాంక్ ఆపరేటర్ మృతి చెందిన సంఘటన సిద్దిపేట పట్టణం లోని లోలెవల్ వాటర్ వర్క్స్ స్టోర్ రూమ్ లో చోటుచేసుకుంది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన ఒగ్గు రాములు(65) సిద్దిపేట పట్టణంలోని లో లెవెల్ వాటర్ వర్క్ స్టోర్ రూమ్ లో వాటర్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. రోజులాగే శుక్రవారం రాత్రి కూడా పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో, స్టోర్ రూమ్ లోనే ఉన్న అతన్ని వాటర్ ట్యాంకర్ వచ్చి బలంగా ఢీకొట్టింది. అతను అక్కడికక్కడే చనిపోగా, గమనించిన మరో వర్కర్ పోశయ్య, పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో, అక్కడికి చేరుకున్న పోలీసులు, అధికారులు రాములు మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీకి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు, బంధువులకు సమాచారం అందజేశారు. వారు మార్చురి వద్దకు చేరుకొని తమకు తెలియకుండా మృతదేహాన్ని తరలించడంపై అనుమానం వ్యక్తం చేశారు. స్టోర్ రూమ్ లో ఉన్న ట్రాక్టర్ దానంతట అదే వచ్చి రాములు ను ఢీకొట్టడంపై అనుమానం వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని నిరసన తెలిపారు. అనంతరం సిద్దిపేట మున్సిపల్ ఆఫీస్ కి వెళ్లి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు. కాగా మృతుడికి భార్య లక్ష్మీ గతంలోనే మరణించగా, కొడుకు శ్రీనివాస్,ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ పోటి చేసే అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం లో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





దుబ్బాక మేజర్ న్యూస్. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 14వ వార్డ్ బీఆర్ఎస్ అభ్యర్థి దొమ్మట భూపాల్ 18వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అంకం హేమలత మధు లకు మద్దతుగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఆయా వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం దుబ్బాక పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పట్టణంలో రోడ్లు డ్రైనేజ్ తాగునీరు వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిరంతరంపనిచేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కొనసాగాలంటేమున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై విశ్వాసంతో ముందుకు వస్తున్నారని 14వ వార్డ్ అభ్యర్థి దొమ్మట భూపాల్ 18వ వార్డ్ అభ్యర్థి అంకం హేమలత మధు లను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**- సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్**

కొల్చారం సూర్య మేజర్ న్యూస్. కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని విజన్ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ నవనీత అన్నారు గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలన పిల్లల అభివృద్ధి పై అధికారులకు అవగాహన కలిగించారు ఈ సందర్భంగా విజన్ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ నాయకురాలు నవనీత మాట్లాడుతూ బాల్య వివాహాలుజరగకుండా అంగన్వాడి టీచర్లు ఆయాలు బి ఎల్ ఓ, ఆశా వర్కర్లు పంచాయతీ కార్యదర్శి లే భాద్యత వహించాల్సి వుంటుందని తెలిపారు. బాలికలకు 18 సంవత్సరాలు యువకులకు 21 సంవత్సరాలు నిండని వారికి వివాహం చేయరాదని అలా వివాహం చేస్తే పురోహితులతోపాటు తల్లిదండ్రులు చుట్టాలు భాజా భజంత్రీలు ఫోటోగ్రాఫర్లు ఫోటోగ్రాఫర్లు లపై కేసు నమోదు జైలు శిక్ష పడుతుంది అన్నారు ఒకవేళ బాల్య వివాహాలు జరిగిన సమాచారం తెలిస్తే 1098 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి అన్నారు 100 నెంబర్ కు కాల్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సి ఎస్ ఎం నవనీత ఉప సర్పంచ్ గుండు నాని దుర్గాప్రసాద్ ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# ఏడుపాయల మహా జాతర ఏర్పాట్లను సమీక్షించిన హైదరాబాద్ జోనల్ ఈడి





కొల్చారం సూర్య మేజర్ న్యూస్. మెదక్ జిల్లా కొల్చారం మండలం లో గల ఏడుపాయల మహా జాతర సందర్భంగా బస్ స్టాప్ ఏర్పాట్లను సమీక్షించిన హైదరాబాద్ జోనల్ ఈడి ఏడుపాయల జాతరకు సందర్భంగా శనివారం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హైదరాబాద్ జోన్ కుశ్రుశఖాన్ మరియు మెదక్ రీజినలు మేనేజర్ విజయ భాస్కర్ మరియు డిప్యూటీ సిపిఎం మరియు ఒరిజినల్ డిప్యూటీ ఆర్ ఎం ఓ కృష్ణమూర్తి డిప్యూటీ రీజినల్ ఎం డి వి రావు ఈ డి ఆఫీస్ డిప్యూటీ సిపిఎం శ్రీనివాసరావు మరియు డిపో మేనేజర్ సురేఖ పాల్గొని టేకులగడ్డ ఎక్స్ రోడ్డు మరియు జాతర బస్ స్టేషన్ ను జరుగుతున్నటువంటి పనులను పరిశీలించడం జరిగింది. టేకుల గడ్డ ఎక్స్ రోడ్లు శాశ్వత బస్ స్టేషన్ కోసం పరిశీలన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు రూ.2.2 కోట్ల నగదు ప్రోత్సాహక బహుమతులు

**- శ్రీరామ్ మెదక్ బ్రాంచ్ మేనేజర్ రత్నాకర్**



కౌడిపల్లి మేజర్ న్యూస్: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రూ.2.2 కోట్ల విలువైన నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు శ్రీరామ్ మెదక్ బ్రాంచ్ మేనేజర్ రత్నాకర్ అన్నారు. శనివారం కౌడిపల్లి మండలంలోని కన్నారం, సలాబత్పూర్, వెలమ కన్నా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో నగదు ప్రోత్సాహకాల పోస్టర్ను ఆవిష్కరించారు. మేనేజర్ మాట్లాడుతూ పదవ తరగతిలో మండల స్థాయిలో అధిక మార్కులు సాధించిన వారికి రూ.10వేలు, తాలూకా స్థాయిలో రూ. లక్ష, జిల్లాస్థాయిలో రూ.2 లక్షలు, రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతికి రూ.5 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది ప్రసాద్, కృష్ణ, భూపాల్ రెడ్డి, సల్మాన్, తదితరులున్నారు.

# నేడు వరిగుంతం గ్రామంలో యశోద హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

**- మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్**




కొల్చారం సూర్య మేజర్ న్యూస్. కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో యశోద హాస్పిటల్, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయుచున్నారు. బిపి జనరల్ మెడిసిన్ కార్డియో ఆర్తో పరీక్షలు చేయించుకోవచ్చు అని తెలిపారు. గ్రామంలో ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ తెలిపారు

## ఇంద్రేశంలో బీజేపీ గర్జన కాంగ్రెస్-బీఆర్ఎస్‌పై

# కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు



(మొదటి పేజీ తరువాయి..)

ప్రజలు కాంగ్రెస్‌ను ఎన్నుకున్నారని, అయితే కాంగ్రెస్ కూడా కుటుంబ రాజకీయాలనే కొనసాగిస్తోందని విమర్శించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా రైతుల పరిస్థితి, ప్రజల జీవన స్థాయి మారలేదని అన్నారు. మహిళలు, వితంతువులకు పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని ఆరోపించారు. 12.5 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసిందని మండిపడ్డారు. ఎన్నికల హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదని అన్నారు.తెలంగాణ ఒకప్పుడు ధనిక రాష్ట్రంగా ఉండగా ప్రస్తుతం అప్పుల రాష్ట్రంగా మారిందని వ్యాఖ్యానించారు. పదేళ్లు బీఆర్ఎస్ దోచుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని ఘాటుగా విమర్శించారు. రాష్ట్రానికి బలమైన, సమర్థవంతమైన ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని ప్రజలకు పిలుపునిచ్చారు.మోడీ ప్రభుత్వ పథకాలపై మాట్లాడిన కిషన్ రెడ్డి, దేశవ్యాప్తంగా కోట్లాది పేదలకు మరుగుదొడ్లు నిర్మించామని, పేద మహిళలకు సబ్సిడీ గ్యాస్ అందిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్నామని చెప్పారు. రైతులకు సబ్సిడీ ఎరువులు అందిస్తున్నామని పేర్కొన్నారు.మోడీ పాలనలో ఉగ్రవాదాన్ని కట్టడి చేసి దేశంలో శాంతియుత వాతావరణం నెలకొల్పామని, అవినీతికి తావులేని పాలన అందిస్తున్నామని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాల్లో బీఆర్ఎస్ నేతల దుర్మార్గాలు బయటపడ్డాయని పేర్కొన్నారు.ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటర్లు గుణపాఠం చెప్పాలని, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాట్లు పూర్తి.

### కౌంటింగ్ సూపర్వైజర్స్ కౌంటింగ్ అసిస్టెంట్ కు శిక్షణ.

### జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....

మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, కౌంటింగ్ సూపర్వైజర్స్ కౌంటింగ్ అసిస్టెంట్ కు శిక్షణ కార్యక్రమం పూర్తయిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు.లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్స్ ల ద్వారా పోలైన ఓట్ల లెక్కింపు ఏవిధంగా చేపట్టాలి, కౌంటింగ్ టేబుల్స్, రౌండ్లు వారిగా ఫలితాలు వెల్లడిలో కౌంటింగ్ సూపర్వైజర్స్ తిసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏజేంట్లు, అభ్యర్థులతో వ్యవహరించాల్సిన అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి సందేహం వచ్చినా వెంటనే పై అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు. నాలుగు మున్సిపాలిటీలకు కలిపి 31 కౌంటింగ్ సూపర్వైజర్స్ ,62 కౌంటింగ్ అసిస్టెంట్స్ ను నియమించుకోవడం జరిగిందని ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఒక రిటర్నింగ్ అధికారికి ఒక టేబుల్ చొప్పున నాలుగు మున్సిపా లిటీలకు 26 టేబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు సూచించారు. ఫిబ్రవరి-13 న ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, సిబ్బంది అందరూ ఐడి కార్డులు ధరించి ఫిబ్రవరి 13వ తారీకు ఉదయం 6 గంటల వరకు కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరుకోవాలని అన్నారు. ఉదయం 8 గంటలకల్లా మున్సిపల్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు దశలలో బ్యాలెట్ బాక్స్ ల ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని, మొదటి దశలో ప్రాథమిక కౌంటింగ్ , రెండవ దశలో వివరణాత్మక కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ఏజేంట్ల వివరాలు అందిన వారికే ఆర్వోలు ఏజేంట్లగా గుర్తింపు కార్డులు జారిచేయాలన్నారు.

# మీ మనిషిగా మీ ముందుకు వచ్చాను ఆదరించండి.

**కుర్చీ గుర్తుకు ఓటేయండి.**
**భారీ మెజార్టీతో గెలిపించండి**
**ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం అభివృద్ధే నా హామీ.**
**ఇండిపెండెంట్ అభ్యర్థి స్వరూప గోపాల్ రెడ్డి**



పటాన్ చెరు మేజర్ న్యూస్...

.ఇస్నాపూర్ మున్సిపాలిటీలో లక్దారం కౌన్సిలర్ గా 2వ వార్డ్‌లో స్వతంత్ర అభ్యర్థి మాచనగరి స్వరూప గోపాల్ రెడ్డి ప్రచారం జోరుగా ఇస్నాపూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతోంది.లక్దారం 2వ వార్డ్ కౌన్సిలర్ గా ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగిన స్వరూప గోపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. వార్డ్‌లోని కాలనీలు, వీధుల్లో పర్యటిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ప్రజల మద్దతు కోరుతున్నారు.ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ "పార్టీల రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం. తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, వీధి దీపాలు, శుభ్రత వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి లగ్దారం 2వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాను" అని హామీ ఇచ్చారు.ప్రచారంలో భాగంగా మహిళలు, యువత, వృద్ధులు ఆయనకు స్వాగతం పలుకుతూ మద్దతు ప్రకటించారు. స్థానికులు మాట్లాడుతూ "ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండే వ్యక్తి కావడంతో గోపాల్ రెడ్డికి ఓటు వేస్తాం" అని తెలిపారు.అంతేకాక ప్రజలను ఉద్దేశించి గోపాల్ రెడ్డి "కుర్చీ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని" విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మొత్తానికి ఇస్నాపూర్ మున్సిపాలిటీ లక్దారం2వ వార్డ్ కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థి మాచనగరి స్వరూపగోపాల్ రెడ్డి ప్రచారం ఎన్నికల పోరును ఆసక్తికరంగా మారుస్తోంది.








## వర్షాధార పంటల అభివృద్ధి పథకం పై రైతుల అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్

నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని పంచగమ గ్రామంలో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో వర్షాధార పంటల అభివృద్ధి పథకం పై రైతుల అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి రైతు అవగాహన సదస్సులో పాల్గొన్నారు. వర్షదార పంటల అభివృద్ధి పథకం గురించి మార్గదర్శకాలు అందించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షదార పంటల అభివృద్ధి పథకం యొక్క ప్రాముఖ్యతను వివరించారు పత్తి, కంది, పెసర వంటి పంటల సాగుతో రైతులకు లాభాలు పెరుగుతాయని, నాణ్య విత్తనాలు, ఎరువులు ఉపయోగించాలని సూచించారు. ఈ పథకం ద్వారా భూసారం కాపాడుకుని, అంతర్పంటలు వేసుకోవడం వల్ల దిగుబడి పెరిగి, ఆదాయం పెరుగుతుందని తెలిపారు. రైతులు



ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.పత్తి, కంది, పెసర పంటలు సాగు - లాభాలు ఎక్కువ అంతర్పంటలు, బోదె పద్ధతి - తేమ రక్షణకు ఉపయోగం.రైతులారా, ప్రభుత్వ పథకాలు పూర్తి ఉపయోగించుకోవలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట పట్లోళ్ల విఠల్ రెడ్డి మాజీ సర్పంచ్ వెంకట రెడ్డి పంచగామ గ్రామ సర్పంచ్ మరియు వ్యవసాయ అధికారులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చందాలతోనే అభివృద్ధి పనులు

## – ప్రభుత్వం ఎక్కడ? ప్రజలే ముందుకొచ్చారు!
## – మల్కాపూర్‌లో కాలనీవాసుల స్వయంకృషి అభివృద్ధి



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలం పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ మల్కాపూర్ గ్రామ శివారులో, నేషనల్ హైవేకు ఆనుకుని ఉన్న 13, 14 వార్డులలో కాలనీవాసులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా ఇంటింటికి చందాలు వేసుకుని అండర్ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులు చేపట్టడం అభివృద్ధిపై వారి చైతన్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇంటికి రూ.25 వేలు చొప్పున చందాలు కలర్స్ స్కూల్ నుంచి లోపలికి వెళ్లే కాలనీలోని నివాసితులు గతంలో ఇంటికి రూ.25,000 చొప్పున చందాలు వేసుకుని సుమారు 100 మీటర్ల అండర్ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులు పూర్తిచేశారు. రోడ్లు గుంతలుగా మారితే, అధికారుల కోసం ఎదురుచూడకుండా తామే మట్టి వేసుకుని తాత్కాలిక మరమ్మతులు చేసుకుంటున్నారు. వర్షాకాలంలో ఇబ్బందులు – స్కూల్ యాజమాన్యాలే పరిష్కారం 14వ వార్డులోని అక్షయ స్కూల్ గత సంవత్సరం ప్రారంభం కాగా, వర్షాకాలంలో స్కూల్ ఎదుట మురికినీరు నిలిచిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో స్కూల్ యాజమాన్యమే స్వంత నిధులతో అండర్ డ్రైనేజ్ పైప్‌లైన్ ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రావు స్కూల్ నిర్వాహకులు మైత్రి కాలనీ పరిధిలో తమ సొంత ఖర్చులతో డ్రైనేజ్ పనులు చేపట్టారు. 13, 14 వార్డులలో కాలనీవాసులు స్కూల్ యాజమాన్యాలు అందరూ కలిసి పాడైన రోడ్ల మరమ్మతులు, అండర్ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులు స్వతహాగా చేపడుతున్నారు. ఇది ఒకవైపు సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలుస్తుండగా, మరోవైపు పాలకవర్గాల నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేస్తోంది. బిల్లులపై ఆరోపణలు – నిజానిజాలు తేలాలా? ఇదే సమయంలో, కొంతమంది నాయకులుప్రజలు చందాలు వేసుకుని చేసిన అండర్ డ్రైనేజ్ పనులపై సంబంధిత శాఖలలో బిల్లులు తీసుకున్నారు” అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. స్పందించాలన్న కాలనీవాసుల డిమాండ్ ఇప్పటికైనా పాలకవర్గాలు సంబంధిత శాఖలు 13, 14 వార్డుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి,శాశ్వత పరిష్కారాలు చూపాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# 63 ఏళ్ల వృద్ధుడికి మూత్ర సమస్యల నుండి శాశ్వత ఉపశమనం

## – విజయవంతమైన ప్రోస్టేట్ శస్త్రచికిత్స




రామచంద్రపురం మేజర్ న్యూస్ : 63 సంవత్సరాల వయస్సు గల శ్రీ వై. రాచయ్య గారు దీర్ఘకాలంగా మూత్ర సంబంధిత సమస్యలతో బాధపడుతూ మెడికవర్ హాస్పిటల్ చందానగర్ వచ్చారు. ఆయనను కన్సల్టెంట్ యూరాలజిస్ట్ ఁ ఆండ్రాలజిస్ట్ డా. రవితేజ రామిశెట్టి గారు పరిశీలించగా, రోగికి తరచుగా మూత్రానికి వెళ్లాలనే అత్యవసర భావన , రాత్రిపూట పదే పదే మూత్ర విసర్జన , మూత్రం అదుపులో లేకపోవడం , మూత్రం చుక్కలుగా రావడం వంటి సమస్యలు ఉండి, రోజువారీ జీవితంలో తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. వైద్య పరీక్షల ద్వారా ఆయనకు సుమారు 110 గ్రాముల పరిమాణంలో ప్రోస్టేట్ గ్రంథి పెరిగి మూత్రనాళంపై ఒత్తిడి కలిగిస్తున్నట్లు గుర్తించారు. దీనివల్ల మూత్ర ప్రవాహం అడ్డంకికి గురవుతోంది. అన్ని జాగ్రత్తలు తీసుకొని పూర్తి స్థాయి వైద్య పరీక్షల అనంతరం ప్రోస్టేట్ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం రోగి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభంగా మూత్ర విసర్జన చేసుకుంటూ పూర్తి ఉపశమనం పొందుతున్నారు. ఈ సందర్భంగా డా. రవితేజ రామిశెట్టి మాట్లాడుతూ, మూత్ర సమస్యలు లేదా ప్రోస్టేట్ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదిస్తే సులభంగా చికిత్స పొందవచ్చు అని సూచించారు.

# జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

## జోగిపేటలో 3 కోట్లతో మైనార్టీలకు ఫంక్షన్ హాలు
## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ
## జోగిపేటలోని వార్డుల్లో ప్రచారం



అందోల్, మేజర్ న్యూస్: జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను గెలుచుకోవడం ఖాయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అందోలు--జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 నెలల్లో రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందజేస్తుందని, ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు, మహిళలు స్వయంగా ఉపాధి పొందేందుకు కుట్టు మిషన్‌లు మంజూరు చేయిస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అందోలు మండలం పరిధిలోని సంగుపేట, మాసానిపల్లి ప్రాంతాల్లో నాలుగు కంపెనీలను ఏర్పాటు చే యిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రజకులు స్వయం ఉపాధి కోసం డ్రైక్లీనింగ్ సెంటర్ ఏర్పాటుకు రూ.6 లక్షల రూపాయలు ఇస్తానని ప్రకటించారు. నేపాల్ నుంచి వచ్చి ఇక్కడే పనిచేసుకొని జీవిస్తున్న కుటుంబాలకు కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. జోగిపేటలో మైనార్టీల కోసం రూ3 కోట్లతో బహద్దూర్ ఖాన్ ఫంక్షన్ హాలు నిర్మాణం చేపడతామన్నారు. రాజ రాజేశ్వర దేవాలయం మీదుగా బైపాస్‌రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు కార్పోరేట్ ఆసుపత్రుల వైపు చూడకుండా గాంధీ, నిమ్స్ వంటి ఆసుపత్రుల్లో మెరుగైన సేవలను పొందాలన్నారు. అందోలు--జోగిపేట మున్సిపాటీ పరిధిలోని 20 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి కోరారు. మాజీ మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మాజీ కౌన్సిలర్లు ఆకుల చిట్టిబాబు ముదిరాజ్, సురేందర్‌గౌడ్, సురేష్, డి.శంకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు

## – పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
## – భారతి నగర్ లో 81 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





రామచంద్రాపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి వార్డులో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్చెరు ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు . భారతి నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో 81 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శనివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సీసీ రోడ్లు, యుజిడీల సామర్థ్యం పెంచుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు.

# 12 వ వార్డు నందు తన భార్య గెలుపు కొరకు కృషి చేస్తున్న పులిమామిడి రాజు



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని 12 వ వార్డు నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత పక్షాన 12 వ వార్డు నందు ప్రతి గడప గడపకు తిరిగి దండంపెడుతూ ప్రతి ఓటరుకు విజ్ఞప్తిచేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని 12 వ వార్డు ప్రతి ఓటరును అభ్యర్థించా రు. ఇట్టి కార్యక్రమంలో 12 వ వార్డు ఇంచార్జ్ వడ్ల బింబాధర్ చారీ, వార్డు ప్రజలు, పిఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, ఖర్చర్ల హరీష్, అఖిల్, గుణాకర్, సుభాష్, మాణిక్యం, పరమదాసు, జగన్నాథం, నరేష్, వినయ్, వెంకటేశం, మనోజ్, అంజనేయులు గౌడ్, శ్రీనివాస్, మాలె శ్రీను, చీలం సురేష్, మహిళలు మాధవి, శశికళ, రాణి, పద్మ, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్‌పై రక్తపాతం

# అతివేగం కుటుంబాన్ని ఛిన్నాభిన్నం

**జూపార్క్ వెళ్లి వస్తుండగా విషాదండ భార్య, స్నేహితుడు మృతి చిన్నారితో సహా నలుగురికి తీవ్ర గాయాలు.**



**పటాన్ చెరు మేజర్ న్యూస్.**
....ఔటర్ రింగ్ రోడ్డుపై మరోసారి అతివేగం ప్రాణాలు బలి తీసుకుంది. సరదా ప్రయాణం క్షణాల్లో విషాదంగా మారింది. కుటుంబంతో కలిసి జూపార్క్ వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కారు అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, చిన్నారితో సహా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దారుణ ఘటన శనివారం సాయంత్రం పటాన్చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం సమీప ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై చోటుచేసుకుంది. బౌరంపేట సింహపురి కాలనీకి చెందిన హరి ప్రసాద్ తన కుటుంబంతో కలిసి హైదరాబాద్ నుంచి వస్తుండగా కారు అత్యంత వేగంతో సర్వీస్ రోడ్డుకు దిగే సమయంలో నియంత్రణ కోల్పోయి బోల్తా పడింది. ప్రమాద తీవ్రతకు వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో మౌనిక (36) హరి ప్రసాద్ భార్య నవీన్ (30) కుటుంబ స్నేహితుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్ హరి ప్రసాద్‌తో పాటు శ్రీహర్ష, అమృత, శుశ్రుత మరియు ఏడాదిన్నర చిన్నారి అగస్త్య తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి వారిని పటాన్చెరు ప్రైవేట్ ఆసుపత్రికి తఓఆర్ఆర్‌పై రక్తపాతం అతివేగం కుటుంబాన్ని ఛిన్నాభిన్నం.

## కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దాం... అభివృద్ధికి బాటలు వేద్దాం..!

### ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి చంద్రశేఖర్

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**
జహీరాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రెండవ వార్డు అభ్యర్థి మస్రత్ సానియా-ఖదీర్ అహ్మద్ కు గమద్దతుగా ఆనంద్ నగర్, మహీంద్ర కాలోనిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి ఎ. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల బి.ఆర్.స్ హయాంలో ఎటువంటి అభివృద్ధికి వార్డు నోచుకోలేదని, కేవలం రెండు సంవత్సరాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత కరెంట్, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు లాంటి అనేక సంక్షేమా పథకాలను అమలు చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన 2వ వార్డు అభ్యర్థి మస్రత్ సానియా -ఖదీర్ అహ్మద్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే

**కోహీర్, మేజర్ న్యూస్ :**



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, సీనియర్ నాయకులు కలీమ్, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. కోహీర్ పట్టణంలోని వివిధ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వెయ్యాలని ఓటర్లను కోరారు. మాజీ సీఎం కెసిఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలే ఇంకా కొనసాగుతున్నాయని తప్పకుండ కారు గుర్తుకు ఓటు వేస్తామని మహిళలు, వృద్దులు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓటు అడిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో అమలుకు నోచుకొని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయేది బిఆరెస్ ప్రభుత్వమే, కోహీర్ మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ పార్టీ దే అని ధీమా వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ తోనే వార్డు అభివృద్ధి సాధ్యం..!

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**



మున్సిపల్ ఎన్నికల ప్రచారం 34వ వార్డులో జోరుగా కొనసాగింది. బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి రజీయబేగం యాదుల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం నల్లేరు మిద నడుకే అని, జహీరాబాద్ మున్సిపాలిటీ గడ్డపై గులాబీ జెండా ఎగుర వేయడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జహీరాబాద్ అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, ఓటర్లు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉంటా.. అశీర్వాదించండి..!



**జహీరాబాద్, మేజర్ న్యూస్:**
కోహిర్ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. 9వ వార్డులో యువ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మద్దూరి సునీత జగదీశ్వర్ ప్రచారం నిర్వహించారు. వార్డులో గడపగడపకు వెళ్లి వృద్ధులు యువకులు మహిళలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి తమను ఆశీర్వదించాలని ఓటర్లను అడిగారు. బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే వార్డులో నెలకొన్న సమస్యలు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. మున్సిపాలిటీగా ఏర్పాటైన కోహిర్ మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరవేయాలని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, రాజశేఖర్, నాయకులు , కార్యకర్తలు, వార్డు ఓటర్లు పాల్గొన్నారు.

## ఎంపిడివోపై చర్యలు తీసుకోవాలి

**కోహిర్ మేజర్ న్యూస్ :**
శివమాలతో విధులకు హాజరవుతున్న పంచాయతీ కార్యదర్శి రేవనయ్యను అవమానించిన ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలని కోహిర్ మండల తహశీల్దారు, ఎస్ఐ లకు వినతి పత్రం శివమాల స్వాములు అందజేశారు. ఈ సందర్భంగా శివ స్వాములు మాట్లాడుతూ శివమాలను కించపర్చిన ఎంపిడివోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివశక్తి సభ్యులు ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త పంపి శ్యామ్ రావు, జిల్లా కార్యదర్శి ఎంపల్లి సంగమేశ్వర్, శివమాల స్వాములు ఉన్నారు.

## జనసేన అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన అభ్యర్థి సాయి కీర్తనకు మద్దతుగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 21 వ వార్డును అభివృద్ధి చేసేందుకు సరికొత్త ప్రణాళికతో జనసేన పార్టీ ఎన్నికల బరిలోకి దిగిందని జనసేన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఇంటింటా ప్రచారం నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా 12వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి షారుక్ ఖాన్



**నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 12వ వార్డ్ అభ్యర్థి షారుఖ్ ఖాన్ ప్రచారంలో భాగంగా శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి తాను గెలిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేసి వార్డును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచుతానని 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి షారుక్ ఖాన్ అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలన్న అది కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు గత పది సంవత్సరాలు తాగునీటి సౌకర్యం సరిగ్గా లేదని మురికి కాలువలు పూర్తిగా మూసుకు పోయి మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తుందని రోడ్లు పూర్తిగా అధ్వానంగా తయారు అయ్యాయి అన్నారు కౌన్సిలర్ గా తనను గెలిపిస్తే నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ ల సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాను అన్నారు ఈ సందర్భంగా శనివారం ఇంటింట ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అందరికీ అందుబాటులో ఉంటా.. నన్ను ఆదరించండి

## 15వ వార్డు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పులిగిల్ల శ్రీనివాస్ గడపగడపకు విస్తృత ప్రచారం



**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో టిఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. 15వ వార్డులో యువ నాయకుడు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పులిగిల్ల శ్రీనివాస్ ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులో గడపగడపకు వెళ్లి వృద్ధులు యువకులు మహిళలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు టిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి తమను ఆశీర్వదించాలని ఓటర్లను వినంబరంగా విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే వార్డులో నెలకొన్న సమస్యలు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అందరికీ అందు బాటులో ఉంటానని పేర్కొన్నారు. మున్సిపాలిటీగా ఏర్పాటైన గడ్డపోతారం మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా రెపరెపలాడించాలని వార్డు ప్రజలను కోరారు. యువతకు అవకాశం కల్పిం చాలని ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ఓటర్లు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా 33 వ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి రవీందర్ నాయక్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



నన్ను గెలిపిస్తే వార్డును అని రంగాల్లో అభివృద్ధి చేస్తానని 33వ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి రవీందర్ నాయక్ తెలిపారు. వీధిలైట్లు పారిశుద్ధ్యం సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ పై దృష్టి పెడతామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేసుకుంటానని తనని ఆశీర్వదించాలని కోరారు.

# జాతీయ ఆహార భద్రత మిషన్ పై, అవగాహన సదస్సు.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని మేడికుంద గ్రామంలో ,రబ్బీ పంట సాగుకు గాను,( జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా )ప్రభుత్వము సబ్సిడీపై శనగ ,జొన్న విత్తనాలు అందించింది. శనగ ,జొన్న పంట సాగు చేసిన రైతులకు ,సస్యరక్షణ మందులు సబ్సిడీపై అందించినారు. జీవన ఎరువులు పి.ఎస్.బి ,ట్రైకోడెర్మా ,విరిడి మందులను ఉచితంగా అందించినారు. వట్టిపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ! పప్పుధాన్యాలు, ఆహార ధాన్యాలను సాగు ప్రోత్సహించడానికి ,ప్రభుత్వము విత్తనాలు ,మందులు సబ్సిడీపై అందిస్తుంది అన్నారు. రబ్బి పంటలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వేసిన పంట తిరిగి వేయరాదు అన్నారు. పంట మార్పిడి చేయాలి అన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ ఎన్ కచూర్ రావు మాట్లాడుతూ ,!ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలను ,ప్రోత్సాహకాలను రైతులు ఉపయోగించుకోవాలిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు ,ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఏఈ ఒ కళ్యాణ్ ,ప్రవీణ్ , శంకరప్ప రైతులు పాల్గొన్నారు.

# పాత కక్షతో యువకుడి దారుణ హత్య.. వీడిన మిస్టరీ

## రెండు రోజుల్లోనే కేసును చేదించిన బొల్లారం పోలీసులు

## వివరాలను వెల్లడించిన సిఐ ఎం.రవీందర్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**

మద్యం మత్తులో మొదలైన గొడవ, పాత కక్ష చివరకు ఒక యువకుడి ప్రాణం తీసింది. ఖాజిపల్లి గ్రామం జీఎంఆర్ కాలనీ శివారు ప్రాంతంలో కలకలం రేపిన ఈ హత్య కేసును ఐడీఏ బొల్లారం పోలీసులు కేవలం రెండు రోజుల్లోనే ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేశారు. ఐడిఏ బొల్లారం ఇన్‌స్పెక్టర్ ఎం. రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నేపాల్‌కు చెందిన దీపన్ తప (26) అనే యువకుడు ఈ నెల 4వ తేదీన ఖాజిపల్లి గ్రామం జీఎంఆర్ కాలనీ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో తీవ్ర రక్తస్రావంతో శవమై కనిపించాడని తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు దర్యాప్తు లో అమీన్‌పూర్ డీఐ సత్యనారాయణ, పటాన్‌చెరు డీఐ రాజు, సిబ్బంది సాంకేతిక ఆధారాల సాయంతో గొల్లగూడెంకు చెందిన వరకంటి దిలీప్ (26)ను నిందితుడిగా గుర్తించి, శుక్రవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. నిందితుడు దిలీప్, మృతుడు దీపన్ తప గతంలో స్నేహితులని, మద్యం తాగే సమయంలో జరిగిన గొడవ కారణంగా దీపన్ పై దిలీప్ పగ పెంచుకున్నాడని విచారణలో తేలింది. ఈ నెల 3వ తేదీ రాత్రి, మద్యం తాగుదామని దీపన్‌ను నమ్మించిన దిలీప్ తన స్కూటీపై నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరూ కలిసి మద్యం సేవించిన తర్వాత, దీపన్ మత్తులోకి జారుకోగానే దిలీప్ ముందస్తు పథకం ప్రకారం రాయితో తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతుడి ఫోన్‌ను దారిలో విసిరేసి అక్కడి నుంచి పారిపోయాదడని తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

